# Prof. T. Anuradha Assumed charge as In-charge Vice-Chancellor of Dravidian University

తేది:03.06.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్‌గా ఆచార్య టి.అనురాధ గారు నియమితులయ్యారు. జీ.వో.ఆర్‌టి.నెం.81, Dt.02.06.2020 ప్రకారం వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్-చాన్సలర్ గా ఆచార్య టి.అనురాధ గారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

వర్శిటీ రిజిస్ట్రార్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆచార్య టి.అనురాధ గారిని వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్‌గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె బుధవారం తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. గత వీసీగా ఉన్న ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు పదవీ విరమణ కావడంతో ఆచార్య టి.అనురాధ గారికి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాధ్యతలను అప్పగించి ఆయన రిలీవ్ అయ్యారు.

ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. వర్శిటీలోని బోధన, బోధనేతర ఉద్యోగులందరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించి సహకరించాలని కోరారు. తనపై నమ్మకంతో ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్‌గా పదవీ బాధ్యతలు అప్పగించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం వర్శిటీ పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





